సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

రంజాన్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి

మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి : కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, మార్చి 1 : రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లపై శనివారం ఐడీవోసీసీ కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ రాహుల్‌శర్మ హాజరై మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలన్నారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రార్థనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డీఎస్పీ సంపత్‌రావు, విద్యుత్‌శాఖ ఎస్ఈ మల్చూర్‌నాయక్, డీపీవో నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆన్‌లైన్ దరఖాస్తులపై అవగాహన కల్పించాలి

దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు జారీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. శనివారం సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ యూడీఐడీ, సోలార్ విద్యుత్ ఏర్పాటుకు మహిళా సంఘాలు డీపీఆర్ అందచేసే అంశంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డీఆర్డీవో, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమశాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ లబ్ధిదారులు యూడీఐడీ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునేందుకు మీసేవ కేంద్రాల నిర్వాహకులకు, డీఆర్డీఏ, సంక్షేమశాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి డీఆర్డీవో నరేశ్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి పాల్గొన్నారు.

సేవా తత్వంతో వైద్య సేవలు అందించాలి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

ములుగురూరల్, మార్చి 1 : ప్రభుత్వ దవాఖానలో విధులు నిర్వర్తించే వైద్యులు, సిబ్బంది సేవాతత్వంతో ప్రజలకు వైద్యం అందించాలని డీఎంహెచ్ డాక్టర్ గోపాల్‌రావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో వైద్యులు, సిబ్బందితో మాతృ మరణాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వారంలో ఒక రోజు గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రమాద సూచికలను గుర్తించి చికిత్స అందించాలన్నారు. ఎనిమియా ముక్తి భారత్ కార్యక్రమంలో ఆరు నెలల నుంచి 59నెలల మధ్య పిల్లలకు ఐరన్ పోలిక్ సిరప్స్, పింక్, బ్లూ, రెడ్ ఐరన్ మాత్రలు అందించాలని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ విపిన్‌కుమార్, డాక్టర్ క్రాంతికుమార్, వైద్యులు శ్రీకాంత్, పవన్ కుమార్, చంద్రకాంత్, రణధీర్, సిబ్బంది సంపత్, సంపత్‌రావు, దుర్గారావు, శకుంతల, సాంబయ్య, స్వరూపరాణి, బాబు, వెంకట్‌రెడ్డి, అరుణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

DUPLEX HOUSE FOR SALE

★G+2 New Constructed Duplex House For Sale at Prime Location. Near Hanuman Junction Wgl. Ready to Occupy (Ground Two Car Parking + Single Bed Room, 1&2nd Duplex + Pent House. Cont: 8985694099.
NTW-6562

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, BAIRI MADHAVI W/o BAIRI MURALIKRISHNA R/o. H.No. 11-23-283, L.B. Nagar, Warangal Mandal, Warangal District, Telangana. My name Changed from RAVULA JAYASREE to BAIRI MADHAVI W/o BAIRI MURALIKRISHNA for all purposes.

BUSINESS OFFER

★@ SUBEDARI... A well known local brand running successfully since 12+ years with excellent Goodwill (Brand & Product wise).. Launched with an intension of spreading chain of stores in tier 2 cities. Handpicked & In-house products of Men, Women, Kids & Home furnishing with an idea of concept retailing. Now looking for Dynamic, Enthusiast and Sound Entrepreneurs to Take Over & Develop to next level. Interested Parties OR Individuals ready to invest 55 to 65 lakhs approx. may Contact: 6300220044.
NTW-000

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పాల్‌సాబ్‌పల్లి రోడ్డుకు మోక్షమెప్పుడో..?

- మావోయిస్టుల ప్రాబల్యంతో 24ఏళ్ల క్రితం మూసివేత
- సుధీర్ఘకాలంగా వాహనదారులకు తప్పనితిప్పలు
- ఏటూరునాగారం పీఎస్ రోడ్డుకు గ్రీన్ సిగ్నల్
- పాల్‌సాబ్‌పల్లి రోడ్డు అనుమతికి దశాబ్దాలుగా స్థానికుల ఎదురుచూపు
- ఇప్పటికైనా మోక్షం లభించేనా..?

పాల్‌సాబ్‌పల్లి రోడ్డు వైపు పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డుపై అడ్డంగా ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాలు

ములుగు, మార్చి1(నమస్తేతెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రం నుంచి పాల్‌సాబ్‌పల్లికి వెళ్లే రోడ్డుకు మోక్షం లభించడం ప్రశ్నార్థంగా మారింది. 2001లో అప్పటి పీపుల్స్ వార్ నక్సల్స్ ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి ఐదుగురిని హత్య చేశారు. భద్రత చర్యల్లో భాగంగా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ దారితోపాటు ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న పోలీస్‌స్టేషన్ నుంచి పాల్‌సాబ్‌పల్లికి వెళ్లే రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనాలు రాకుండా రెండు ఇనుప స్తంభాలను పాతి అడ్డంగా ఇనుప పైపును అమర్చారు. దీంతోపాటు పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న సఫాయివాడకు వెళ్లే రెండు గల్లీలకు అడ్డంగా ఐదు చొప్పున పైపులను పాతారు. ఈ కాలనీలో నాటి ఎమ్మెల్యే పోదెం వీరయ్య హయాంలో సీసీ రోడ్డు పనులు జరుగగా రోడ్డు అభివృద్ధిలో భాగంగా వాటిని తొలగించారు. అయితే పాల్‌సాబ్‌పల్లి రోడ్డుకు వెళ్లే దారిని మూసివేయడంతో దాదాపు 24ఏళ్లుగా వాహనాలు ఈ దారి వెంట వెళ్లడం లేదు. దీంతో పాల్‌సాబ్‌పల్లి, సఫాయివాడ, సుభాష్‌నగర్, హనుమాన్‌బస్తీకి చెందిన ప్రజలు కలెక్టరేట్ దారి గుండా ప్రయాణిస్తున్నారు. ప్రజలు ఇనుప పైపును తీసి రాకపోకలు చేస్తున్నారనే ఉద్దేశంతో పోలీసులు సెంట్రీ పాయింట్ సమీపంలో ఏడు ఇనుప స్తంభాలను అడ్డంగా పాతారు. ఆర్టీసీ బస్టాండ్ వైపు రోడ్డుకు రావాలంటే ఆయా కాలనీవాసులు కలెక్టరేట్‌తో పాటు సినిమా టాకీస్ రోడ్డు గుండా రావాల్సి వస్తోంది. తప్పని పరిస్థితుల్లో కొందరు ద్విచక్రవాహదారులు, పాదచారులు ఇనుప స్తంభాల సందుల్లో నుంచి రాకపోకలు చేస్తున్నారు.

నాడు మావోల సంచారం కారణంగా రోడ్డు బ్లాక్

ములుగులో నాడు మావోయిస్టుల సంచారం ఉన్న కారణంగా పోలీసులు భద్రత చర్యల్లో భాగంగా రోడ్డును బ్లాక్ చేశారు. అందాజ 1995లో మదనపల్లి రోడ్డు వైపు అద్దె భవనంలో ఉన్న కోర్టును మావోయిస్టులు పేల్చివేశారు. అదే సమయంలో బండారుపల్లి రోడ్డు వైపు నిర్మాణం అవుతున్న కోర్టు భవనాన్ని సైతం పేల్చివేశారు. ఈ సంఘటనలు జరిగిన అనంతరం కొన్నేళ్లకు ములుగు తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలను పేల్చివేసేందుకు బకెట్ బాంబులను అమర్చారు. ఆ సమయంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాంబులను నిర్వీర్యం చేశారు. దీంతోపాటు ములుగు పోలీస్ స్టేషన్ ఎదుట పోలీస్ కానిస్టేబుల్‌ను మావోయిస్టులు టార్గెట్ చేసి అతన్ని చంపేందుకు వచ్చి కవల సోదరుడిని రాత్రి సమయంలో కాల్చి చంపి పరారయ్యారు. ఈ సంఘటనల అనంతరం ఏటూరునాగారం పీఎస్‌ను పేల్చివేయడం.. ఇలా వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పోలీసులు పీఎస్ భద్రతలో భాగంగా పాల్‌సాబ్‌పల్లి రోడ్డును మూసివేశారు. ప్రస్తుతం ఏటూరునాగారం పీఎస్ నుంచి రాకపోకలకు అనుమతించిన అధికారులు పాల్‌సాబ్‌పల్లి రోడ్డుకు సైతం అనుమతించాలని కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట తెరుచుకున్న రహదారి..

- రాకపోకలకు గ్రీన్ సిగ్నల్
- రెండు దశాబ్దాల తర్వాత మోక్షం

పోలీసు స్టేషన్ ముందు నుంచి వెళుతున్న బస్సు

ఏటూరునాగారం, మార్చి 1 : రెండు దశాబ్దాల తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డు రాకపోకలకు తెరుచుకుంది. 2001జూలై అప్పటి పీపుల్స్‌వార్ నక్సల్స్ ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌ను డైరెక్షనల్ మైన్స్‌ను రెండు ట్రాక్టర్లలో ఏర్పాటు చేసి పేల్చివేశారు. విప్లవోద్యమ చరిత్రలో తొలిసారి ఈ పోలీస్‌స్టేషన్ పేల్చివేసిన ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఘటనలో హనుమాన్ ఆలయం వద్ద పూజలు నిర్వహించే అర్చకులు, పక్కనే అటవీశాఖ చెక్‌పోస్టులో విధులు నిర్వర్తిస్తున్న ఫారెస్టు గార్డుతోపాటు పోలీసులు కూడా చనిపోయారు. ఇక అప్పటి నుంచి పోలీసులు ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్ ముందు నుంచి వాహనాల రాకపోకలను నిషేధించారు. రెండు వైపులా వాహనాలు వెళ్లకుండా పైపులను ఏర్పాటు చేశారు. ఇక వాహనాల రాకపోకలకు ఐటీడీఏ పీవో నివాసం గృహం చుట్టూ ఏర్పాటు చేశారు. దీంతో నాలుగు మూల మలుపులు తిరగాల్సి వచ్చేది. దీంతో ఈ దారిగుండా ప్రయాణం ఇబ్బందిగా ఉండేది. తాజాగా జిల్లా ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ప్రస్తుతం రోడ్డును తెరిచారు. రెండు దశాబ్దాల క్రితం మూతపడిన రోడ్డు కాస్త తెరుచుకోవడంతో వాహన దారులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశానుసారం అభివృద్ధిలో భాగంగా వాహనదారులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు శనివారం సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్‌లు గేట్లు గేట్లు ఎత్తి వేసినట్లు ఆయన తెలిపారు.

అటవీశాఖ ఫాస్టాగ్ చెక్ పోస్టు ప్రారంభం

ఏటూరునాగారం, మార్చి 1 : ఏటూరునాగారం అటవీశాఖ చెక్‌పోస్టు వద్ద శనివారం నుంచి ఫాస్టాగ్‌ను అమల్లోకి తీసుకువచ్చినట్లు ఎఫ్ఆర్‌వో అబ్దుల్ రెహమాన్ తెలిపారు. గతంలో ఇక్కడ మాన్యువల్ వాహనాల నుంచి రుసుము వసూలు చేశారు. కాగా, టెక్నాలజీ కాస్త పెరగడంతో అటవీశాఖ అధికారులు ఇక్కడ చెక్‌పోస్టు వద్ద ఫాస్టాగ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో టోల్ గేట్ వద్ద వాహనం దగ్గరకు రాగానే ఖాతా నుంచి డబ్బులు చెల్లింపు అయ్యే పద్ధతిని అటవీశాఖ అధికారులు కూడా ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, అంబులెన్స్‌లు ఎలాంటి రుసుము చెల్లించకుండా వెళ్లేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేశారు.

రైతుల వివరాల సేకరణ

ములుగురూరల్, మార్చి 1 : వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం(నూగూరు)మండలాల్లో రైతులునష్టపోయిన మక్కజొన్న పంటలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వివరాలను సేకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు బృందాలను ఏర్పాటు చేయగా ప్రస్తుతానికి 414మంది రైతులకు చెందిన 838ఎకరాల మక్కజొన్న విత్తన ఉత్పత్తి సంబంధించి నష్టపోయినట్లు గుర్తించామని పేర్కొన్నారు. సోమవారం వరకు ఈ పరిశీలన జరుగుతుందని, ఎవరైనా మిగిలిన రైతులు ఉంటే వ్యవసాయ విస్తరణ అధికారికి వివరాలను అందించాలన్నారు. బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నట్లు ఆయన వివరించారు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ములుగురూరల్, మార్చి 1 : ములుగు జిల్లా కేంద్రంతోపాటు మల్లంపల్లి మండలంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయ ఎదుట ఎంసీపీఐయూ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజమొగిలి, సూరయ్య, వెంకన్న, సాంబయ్య, చిన్న మల్లయ్య, రవిచంద్రునాయక్, సామల నాయక్, రవి, మల్లయ్య, రామిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

సమాజంలో పోలీసులకు ప్రత్యేక గౌరవం

గోవిందరావుపేట, మార్చి 1 : పదవీ విరమణ పొందిన తర్వాత కూడా సమాజం నుంచి గౌరవాన్ని పొందేవారిలో పోలీస్ అధికారులు ముందు వరుసలో ఉంటారని తెలంగాణ స్పెషల్ పోలీస్ 5వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ కే సుబ్రహ్మణ్యం అన్నారు. ఏఆర్ ఎస్సైగా విధులు నిర్వర్తించిన జనార్దన్‌రెడ్డి ఉద్యోగ విరమణ పొందగా సతీసమేతంగా ఆయనను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. కమాండెంట్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల కాలంపాటు పోలీసుశాఖలో జనార్దన్‌రెడ్డి నిర్వహించిన విధులు నేటి తరం పోలీస్‌లకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

జయశంకర్ పెయింటర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

కృష్ణ కాలనీ, మార్చి 1 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జయశంకర్ పెయింటర్స్ యూనియన్ భూపాల్‌పల్లి అర్బన్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జయశంకర్ పెయింటర్స్ యూనియన్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడిగా కీర్తి రాజమౌళి, ఉపాధ్యక్షులుగా ఎర్ర విజయ్, నోముల రఘు, ప్రధాన కార్యదర్శులుగా తోటకూరి గణేశ్, అరికెల్ల శ్యామ్, కోశాధికారులుగా గుగులోత్ రమేశ్, అక్కపెల్లి సంపత్, సలహాదారులు కుక్క శ్రీనివాస్, గాలిపెల్లి గట్టయ్య, భూక్యా రమేశ్, సహాయ కార్యదర్శులుగా అత్కూరి మల్లేశ్, జంగిలి ప్రమోద్, ప్రచార కార్యదర్శిగా అమృత అశోక్, సభ్యులు సెగ్గం దశరథం, టీ రామకృష్ణ, పాలడుగుల ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి పెయింటర్ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్, మార్చి 1 : ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటిని సాధించే దిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆరు మండలాలకు చెందిన 20పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు కెరీర్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో 10వ తరగతి కీలకమైందని, కష్టపడితే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఉన్నత స్థాయిలో నిలిచి సమాజ అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు. సమావేశంలో ట్రాన్స్‌ఫార్మ్ స్కూల్ నేహారానా, ప్రతినిధులు, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

శనివారం రాష్ట్ర సెర్ప్ సీఈవో డీ దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డీజెబిలిటీ ఐడీ జారీ, సోలార్ పవర్ ప్లాంట్లపై కలెక్టర్లతో నిర్వహించిన వీసీలో ములుగు జిల్లా నుంచి కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. దివ్యాంగులకు యూడీఐడీ సెంటర్ జనరేట్ చేయాలని, నూతన దివ్యాంగులకు మీ సేవ ద్వారా కార్డు దరఖాస్తుల చేయాలని అన్నారు. ఈ నెల 1నుంచి సదరం సర్టిఫికెట్ల విధానానికి స్వస్తి పలికి నూతనంగా యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్డులు ఇతర రాష్ట్రాల్లో సైతం ఉపయోగపడుతాయని తెలిపారు.

రైతులకు మద్దతు ధర చెల్లించి ఆదుకోవాలి

బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు

మిర్చి పంటను పరిశీలిస్తున్న లక్ష్మణ్‌బాబు

కన్నాయిగూడెం, మార్చి 1 : ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర చెల్లించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనర్సింహరావు అన్నారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మండలంలో పర్యటించారు. కొత్తూరు, బుట్టాయిగూడెం, సింగారం, గూర్రేవుల, కన్నాయిగూడెం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బుట్టాయిగూ డెం ప్రజాపాలన గ్రామసభలో పురుగులమందు తాగి మృతిచెందిన కుమ్మరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పులపాలవుతున్నామని స్థానిక రైతులు లక్ష్మణ్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా రైతులు వేసిన పంటలను పరిశీలించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనవరి 23న బుట్టాయిగూడెంలో జరిగిన గ్రామసభలో అర్హుల జాబితాలో తన పేరు రాలేదని పురుగులమందు తాగి మృతిచెందిన నాగేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు రూ.25 వేలు మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు అర్థం చేసుకున్నారని, స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటామని ప్రజలు అంటున్నారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య, సీనియర్ నాయకులు ప్రదీప్‌రావు, చిన్నికృష్ణ, అలెం ప్రభాకర్, కిశోర్, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, నారాయణ, జగన్, వెంకటయ్య, వలీబాబా, రాంబాబు, నరేందర్, కేశవరావు, యూత్ నాయకులు అశోక్, రాజేశ్, సాంబయ్య, నర్సింగరావు, రవీందర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

ఏటూరునాగారం : మండలంలోని రొయ్యూరు, శంకరాజుపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహరావు పరార్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కాకుల మర్రి ప్రదీప్‌రావు, వలీబాబా, తాడూరి రఘు, కురుమ శ్రీనివాస్, ఆత్కూరి రాంబాబు, కొండగొర్ల తిరుపతి, గట్టు నర్సింహులు, జిట్ట ఈశ్వర్, సోదారి రమేశ్, అల్లంల బుచ్చయ్య, అజహార్ ఉన్నారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళి

మహదేవపూర్ : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కృష్ణకాలనీ/మహదేవపూర్/మంగపేట/వెంకటాపూర్/వాజేడు, మార్చి 1 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా ఇన్‌చార్జీ అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో శనివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమ పోరాటంలో అనేక మంది మాదిగలు ప్రాణత్యాగాలు చేశారన్నారు. ఆ అమరుల ప్రాణత్యాగాల ఫలితమే 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పుగా భావిస్తున్నామన్నారు. కళాకారుల సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ మచ్చ దేవేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు నోముల శ్రీనివాస్, రేణికుంట్ల రవి, దోర్నాల రాజేందర్, అంతడుపుల సురేశ్, నేరుపటి అశోక్, మడిపల్లి సుమన్, మంద తిరుపతి, దోర్నాల భరత్, సిరుపంగ చంటి, మంచినీళ్ల వై కుంఠం, బొ డికల సమ్మయ్య, శ్రీకాంత్, గుర్రం సమ్మన్న పాల్గొన్నా రు. అలాగే, మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ ఆధ్వర్యంలో శనివారం అమరులైన మా దిగలకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, నల్లభూగ ధ ర్మయ్య, మోతె సాంబయ్య, మంథెన రవితేజ, లింగాల సుశాంత్, చకినారపు తారా చందు, బెల్లంపల్లి జాషువా, కొలుగూరి శ్రీకాంత్ పాల్గొన్నారు. మంగపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంపెల్లి సమ్మయ్యమాదిగ, పరికి శ్రీనుమాదిగ, ఎంపెల్లి వీరస్వామి, లంజపెల్లి రవి, నైనార పు కేశవులు, గాజర్ల రాజు పాల్గొన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లో మాదిగ అమరవీరులకు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోరే లింగస్వామి, ఎమ్మెస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చంటి భద్రయ్య, అశోక్, చరణ్, విజయ్, రాజుకుమార్, రమేశ్, కుమార్, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు. వాజేడులో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి, నాయకులు బలుసుపాటి రాజు, అరికిల్ల వేణు, కర్నె ఓంకార్, ఎల్లయ్య, ఆదినారాయణ మాదిగ అమరులకు నివాళులర్పించారు.



రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్లు

ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల

మొగుళ్లపల్లి, మార్చి 1 : అప్పుల బాధతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన మండల కేంద్రానికి చెందిన రైతు అరికాంతపు రాజ